


RNI NO. TELTEL201876342

# లోకంతీరు

సామాజిక, రాజకీయ దిన పత్రిక

స్పెషల్ సంచిక

నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ | సోమవారం | 12-08-2024 | పేజీలు : 04 | వెల ; 3.00


# అమేజాన్ క్రొత్త హైపర్ స్కేల్ డేటా సెంటర్ హైదరాబాద్‌లో









- అమెజాన్ వెబ్ సర్వీసెస్ (AWS) విస్తరణ
- ఏఐ ఆదారిత డేటా సెంటర్ పై చర్చలు
- అమెరికా పర్యటనలో కంపెనీ ప్రతినిధులతో సంప్రదింపులు

**హైదరాబాద్, ఆగస్టు 11 ( లోకంతీరు ) :** అమెజాన్ కంపెనీ హైదరాబాద్‌లో తన డేటా సెంటర్ ను విస్తరించే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ప్రదర్శించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ (AWS) డేటా సెంటర్ ప్లానింగ్ అండ్ డెలివరీ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్, కంపెనీ ప్రతినిధి బృందంతో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారు సమావేశమయ్యారు. తెలంగాణలో డేటా సెంటర్ కార్యకలాపాలపై చర్చలు జరిపారు.ఇప్పటికే తెలంగాణలో అమెజాన్ కంపెనీ కార్యకలాపాలను విస్తరించింది. ప్రపంచంలోనే అమెజాన్ కంపెనీకి చెందిన అతిపెద్ద కార్పొరేట్ భవనం హైదరాబాద్లో ఉంది. గత ఏడాది అమెజాన్ డెడికేటేడ్ ఎయిర్ కార్గో నెట్‌వర్క్ 'అమెజాన్ ఎయిర్' ప్రారంభించింది.అమెజాన్ వెబ్ సర్వీసెస్ కు (AWS) సంబంధించి హైదరాబాద్లో మూడు డేటా సెంటర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయి. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ ఆధారిత సేవలతో కొత్త హైపర్ స్కేల్ డేటా సెంటర్‌తో పాటు తమ వ్యాపారాన్నివిస్తరించే ఆలోచనలను ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు పంచుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ అమెజాన్‌తో చర్చలు విజయవంతమయ్యాయని ప్రకటించారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారంతో పాటు ఉత్తమమైన ప్రోత్సాహకాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో భారీ విస్తరణకు కంపెనీ ముందుకు వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.అమెజాన్ వెబ్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో తమ క్లౌడ్ సదుపాయాలను మరింత విస్తరించే అవకాశాలపై ఆనందం వ్యక్తం చేశారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్ సేవల వృద్ధికి హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ వృద్ధిలో ఆశించిన లక్ష్యాలను అందుకునేందుకు తమ కంపెనీ భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందన్నారు.




- బెదిరింపులకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు
- డబ్బులు పంపకుంటే కాళ్లు తీస్తామని హెచ్చరిక

**ఆర్మూర్ , ఆగస్టు 11 ( లోకంతీరు ) :** బెదిరింపులకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు.. డబ్బులు పంపకుంటే కాళ్లు తీస్తామని హెచ్చరిక. భయాందోళనలు వ్యక్తం చేస్తున్న బాధితులు.సైబర్ నేరగాళ్లు రోజురోజుకు అతి తెలివి ప్రదర్శిస్తున్నారు. పోలీసు యూనిఫామ్ ధరించి మోసాలకు పాల్పడడం గమనించదగ్గ విషయం. బ్యాంక్ అకౌంట్, ఎటిఎం ల ద్వారా డబ్బులు కొట్టేసి సైబర్ నేరగాళ్లు ఏకంగా బెదిరింపులకు పాల్పడుతున్నారు. డబ్బులు పంపకపోతే గల్ఫ్ దేశంలో ఉన్న మీ నాన్న కాళ్లు చేతులు తీసేస్తామంటూ హెచ్చరించడంతో బాధిత కుటుంబీకులు ఆందోళనకు గురవుతున్నారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సంబంధం ఉన్న కుటుంబీకులకు వాట్సాప్ లలో మాట్లాడడం మెసేజ్ లు చేయడంతో అయోమయానికి గురవుతున్నారు. ఆర్మూర్ పట్టణానికి చెందిన రాజన్న అనే వ్యక్తికి శనివారం వీడియో ఫోన్ కాల్ వచ్చింది. దీంతో ఫోన్ లిఫ్ట్ చేయడంతో పోలీస్ యూనిఫాం వేసుకున్న వ్యక్తి కనిపించాడు.వెంటనే మీ కూతురు ఎక్కడుందో నీకు తెలుసా..నీతో చివరిసారి ఎప్పుడు మాట్లాడింది అంటూ ప్రశ్నించాడు. దీంతో ఆందోళన గురైన రాజన్న వెంటనే కోలుకొని తన సమీపంలోనే ఉన్న కూతురు వద్దకు పరుగుపెట్టాడు. ఎదురుగా ఉన్న కూతుర్ని చూసి ఊపిరి పీల్చుకొని నా కూతురు ఇక్కడే ఉంది మాట్లాడతావా అంటూ ఫోన్ చూపించడంతో సైబర్

2లో

# మూడవ కల్లుడిపోలో అక్రమ ఆధార్ కార్డులు

- గీతాకార్మికుల కోసం అడ్రస్‌లు మార్పులు చేర్పులు
- నగరంలో నివాసం లేకున్న గీతాకార్మికుల గుర్తింపు
- ఎక్సైస్ డిప్యూటీ కమిషనర్‌కు ఆధారాలు అందచేత
- ప్రభుత్వ ఉద్యోగికి సైతం సభ్యత్వం

**నిజామాబాద్ , ఆగస్టు 11 (లోకంతీరు) :** జిల్లాలోని బోధన్‌లో నకిలీ ఆధార్ కార్డులతో పాసుపోర్టులు ముందే ఇటీవల నకిలీ సర్టిఫికేట్లతో పాసుపోర్టులు పొందగా ఇప్పుడు తాజాగా నగరంలోని మూడవ కల్లుడిపోలో గీతాకార్మికులకు సభ్యత్వం ఇవ్వాలని ఆధార్ కార్డలలో అడ్రస్‌లు మార్పులు, చేర్పులు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ్యధార్‌కార్డులను మార్పులు చేసిన తర్వాత ఎక్సైజ్ అధికారులు టాఫింగ్ టెస్ట్‌లు నిర్వహించారు. ఈ కల్లు డిపోలలో స్థానిక గీతా కార్మికులకు కాకుండా స్థానికేతరులకు సభ్యత్వం ఇవ్వడంతో దీనిపై ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదులు చేశారు. ఎక్సైజ్ నిబంధనల మేరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి నగరంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని టాడిటాఫర్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి టాఫింగ్ టెస్ట్ నిర్వహించిన తర్వాత

2లో

# ఘనంగా అన్నబావు సాటే 104 జయంతి వేడుకలు



- అన్న బావు సాటే కు భారతరత్న ఇవ్వాలి
- ఉత్తమ్ బాలేరావ్

**తానుర్, ఆగస్టు 11 (లోకంతీరు):** అన్నబావు సాటే 104 జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారు. తానుర్ మండలం ఉమ్రి కే గ్రామంలో సాహిత్య రత్న డా.అన్న భావు సాటే 104వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నబావు సాటే క్రాంతి సేన ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు ఉత్తమ్ బాలేరావ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నబావు సాటే కు భారతరత్న బిరుదు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మన బాధలను అర్థం చేసుకొని గత 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న మన వర్గీకరణ ఆయన పోరాట ఫలితంగా లభించింది.ఈ వర్గీకరణకు సమ్మతించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలాగే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.అంతే కాకుండా వర్గీకరణ కొరకు

3లో

లోకంతీరు

RNI NO. TELTEL2018 76342

నిజామాబాద్ కామారెడ్డి

పేజి-2

నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ సోమవారం 12-08-2024 పేజీలు : 04 వెల :

(మొదటి పేజీ తరువాయి )

# రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్ళు




నేరగాడు కాల్ కట్ చేశాడు. అదేవిధంగా ఆర్మూర్ కు చెందిన రవి అనే వ్యక్తికి అదే ఫోన్ నెంబర్ నుండి వాట్సప్ కాల్ వచ్చింది. రాజన్న, రవి లు స్నేహితులు కావడంతో ఒకరికొకరు విషం చెప్పుకోవడంతో ఫోన్ లిఫ్ట్ చేయలేదు. అనంతరం ఆర్మూర్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన అంజలి, ప్రవీణ్ అనే వ్యక్తులకు ఉదయం ఫోన్ కాల్ వాట్సాప్ కాల్స్ వచ్చాయి. ప్రవీణ్ ఫోన్ నెట్వర్క్ లేకపోవడంతో రిసీవ్ చేసుకోలేకపోయాడు. వెంటనే గ్రామానికి అంజలి అనే అమ్మాయికి వాట్సాప్ కాల్ వచ్చింది. మీ నాన్న ను పోలీసులు డ్రగ్ కేసులో పట్టుకున్నారు అతని విడిపించాలంటే వెంటనే ఇండియా వి పదివేల రూపాయలు పంపించాలని డిమాండ్ చేశాడు. దీంతో భయానికి గురైన అంజలి




ప్రస్తుతం నా వద్ద పదివేలు లేవు 5000 ఉన్నవి పంపిస్తానని సమాధానం ఇచ్చింది. దీంతో సైబర్ నేరగాడుమాట్లాడుతూ పదివేలు పంపించకుంటే కాళ్లు చేతులు తీసివేస్తామని హెచ్చరించాడు. దీంతో మరింత భయానికి గురైన అంజలి 5000 పంపడానికి సిద్ధపడింది. వెంటనే పక్కింటి వారిని సంప్రదించి విషయం చెప్పగా గల్ఫ్ దేశంలో ఉన్న అంజలి తండ్రికి ఫోన్ చేయగా క్షేమంగా ఉన్నానని చెప్పాడు. కాగా సైబర్ నేరగాళ్ల పని అయి ఉంటుందని గ్రహించిన గ్రామస్తులు ఫోన్ లిఫ్ట్ చేయడం మానేశారు. సైబర్ నేరగాడు మెసేజ్ ల పై మెసేజ్లు చేసినప్పటికీ స్పందించకపోవడంతో సమస్య సద్దుమణిగింది. అయినప్పటికీ సైబర్ నేరగాళ్ల ఆగడాలు మితిమీరుతున్నాయి. దీంతో సైబర్ క్రైమ్ పోలీసులు ప్రత్యేక దృశ్య సారించి తగు చర్యలు

# తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల పై ఛాయాచిత్ర ప్రదర్శన

- నిజామాబాద్ లో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 13 నుంచి 14వ తేదీ వరకు
- జిల్లాలోని యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్

**నిజామాబాద్, ఆగస్టు 11( లోకంతీరు ) :** కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 13 నుంచి 14వ తేదీ వరకు రెండు రోజుల పాటు తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల పై ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాట్లు చేసినట్లు సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసే ఈ ప్రదర్శనను ఈ నెల 13న ఉదయం 10:45 గంటలకు ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ మాట్లాడుతూ.....ఈ ఎగ్జిబిషన్ లో విదేశీ పాలన నుంచి భారతదేశాన్ని విముక్తి చేయడానికి తెలుగు స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు, కృషిని ప్రస్తుత తరానికి తెలియజేయడమే ఈ ఫోటో ఎగ్జిబిషన్ లక్ష్యం. ఈ ఫోటో ప్రదర్శనలో ంరాంజీగోండు, కుమురం భీం, చాకలి ఐలమ్మ, స్వామి రామానంద తీర్థ,అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం పంతులు తదితరుల పాత్రను ప్రస్తుత తరానికి క్లుప్తంగా వివరిస్తుంది అన్నారు. జిల్లాలోని యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.




# అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



**కామారెడ్డి జిల్లా బిబిపేట, ఆగస్టు 11 ( లోకంతీరు ) :** బీబీపేట మండలం తుజాల్ పూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులు గా తలారి కిరణ్, ఉపాధ్యక్షులు దోనకంటి నాగరాజు, ప్రధాన కార్యదర్శి నీరడి వెంకటేష్ , కార్యదర్శి పరదేశి నరేష్ , కోశాధికారి అందె రమేష్ గౌడ్ సలహాదారులు తలారి రమేష్, తలారి ప్రభాకర్, గోప రాజు, కరికే నరేష్, చిట్టపురం పర్శరములు, కోటగిరి పర్శరాములు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.


(మొదటి పేజీ తరువాయి)

# మూడవ కల్లుడిపోలో అక్రమ ఆధార్ కార్డులు




లైసెన్స్ అందిస్తారు. ఇక్కడ స్థిర నివాసం లేదు కానీ ఇక్కడ ఉన్నట్లు ఆధార్‌కార్డులలో మార్పులు చేర్పులు అడ్రస్‌లపై టాడిటాఫర్స్‌గా లైసెన్స్‌ను పొందారు. నగరంలోని ఓ ప్రవేట్ స్కూల్ యాజమాని ఇంటిపై టాడిటాఫర్స్‌కు చెందిన అడ్రస్‌లు పెట్టడం కోసమెరుపు. ఈ మూడవ కల్లుడిపోలో భీంగల్, సిరికొండ, ఇందల్వాయి మండలాలతోపాటు సిరిసిల్లా, నిర్మల్, నల్గొండ జిల్లాలకు చెందినవారు సభ్యత్వం కలిగి ఉన్నారు. అక్కడ ఉండే వారికి ఎలా ఆధార్‌లో అడ్రస్‌లు మార్పులు చేసి ఇస్తారని ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామీణ ప్రాంతం తోపాటు ఇతర జిల్లాలకు చెందిన వారికి గీతాకార్మికులకు మూడవ కల్లుడిపోలో ఎలా అవకాశం కల్పిస్తారనే ప్రశ్నలు తలెత్తున్నాయి. కానీ ఈ మూడవ కల్లు డిపోలో చేరాలంటే ఎలాంటి రూల్స్‌గీల్స్ ఉండవనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో గీతాకార్మికుల లైసెన్స్‌లు పొంది ఇక్కడ సభ్యత్వం తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని గీతాకార్మికులు డిమాండ్ చేస్తున్నారు. నకిలీ అడ్రస్‌లను ఆధార్‌కార్డులలో సృష్టించి లైసెన్స్‌లు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని గీతాకార్మికులు ఎక్సైజ్ అధికారులకు విన్నవించారు. మూడవ కల్లుడిపోలో ఆ్యధార్‌కార్డులలో అడ్రస్‌లలో వచ్చిన మార్పులపై ఎస్‌హెచ్‌వో దిలీప్, కోఆపరిటివ్ ఇన్స్‌పెక్టర్ రాహుల్, ఇతర ఎక్సైజ్ ఆ్యధికారులు ఎందుకు తనిఖీలు చేపట్టడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై నగరంకు చెందిన పలువురు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ఎక్సైజ్‌కమిషనర్ శ్రీధర్, రాష్ట్ర ఎక్సైజ్ డైరెక్టర్ ఆజయ్‌రావు,




నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డిలకు ఫిర్యాదులు చేశారు. సమాచారహక్కు చట్టం ద్వారా వెలుగులోకి....నగరంలోని మూడవ కల్లుడిపోలో స్ధానికేతరులు ఉన్నారని నవంబర్ 26, 2021లో సమాచారహక్కు చట్టం ద్వారా నగరంకు చెందిన వారు వివరాలను సేకరించారు. ఈ వివరాలలో టీఎఫ్‌టీ లైసెన్స్‌లో భీంగల్ మండలంలోని గోన్‌గోప్పుల గ్రామానికి చెందిన కోత్తూరి సుదర్శన్‌రెడ్డి, కోత్తూరి అమృత్‌గౌడ్, కోత్తూరి మహేంధర్‌గౌడ్, సామల స్వామిగౌడ్, శేపూరి ప్రవీణ్‌గౌడ్, యన్. నడిపి భోజాగౌడ్, శేపూరి ధర్మగౌడ్, యం. నర్సాగౌడ్‌కు సభ్యత్వం ఉన్నట్లు ఎక్సైజ్ అధికారులు సమాచారహక్కు దరఖాస్తు చేసుకున్న వారికి అందించారు.

# నిజామాబాద్ జిల్లాలో న్యూరో సంబంధిత రోగులకు సువర్ణ అవకాశం

**నిజామాబాద్,ఆగస్టు 11(లోకంతీరు) :** నిజామాబాదులో హాస్పిటల్ నెలకొల్పడం అభినందనీయం.. న్యూరో ఫిజీషియన్ డాక్టర్ గోవీన్ మంద భవానీ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించడం అభినందనీయమని ఐఎంఏ అధ్యక్షులు బి దామోదర్ అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్వాడిలో భారత్ ల్యాబ్ ముందుర శ్రీ భవానీ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఎం ఏ అధ్యక్షులు బి. దామోదర్ రావు. డి ఏ, ఐఎం ఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీశైలం, ఐఎంఏ ట్రెజరర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, తాన అధ్యక్షులు డాక్టర్ ఎస్ శివ ప్రసాద్ హాజరయ్యారు. ఈ









సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజామాబాదులోని ఏఐఐఎంఎస్ న్యూరో డాక్టర్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. నిజామాబాదులో అందరికీ అందుబాటులో ఈ హాస్పిటల్ ను ప్రారంభించడం సంతోషకరం అన్నారు. గ్రామీణ నేపథ్యం కలిగిన డాక్టర్ అయి ఉండి హైదరాబాద్ లాంటి పట్టణాలలో హాస్పిటల్ పెట్టీ నిర్వహించే నైపుణ్యం ఉన్నప్పటికీ జిల్లా ప్రజలకు సేవలు అందించాలని నిజామాబాదులో నెలకొల్పడం జిల్లా ప్రజలకు సువర్ణ అవకాశమన్నారు. న్యూరో సంబంధిత రోగులు వైద్య సేవలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వేణు, గోపాల్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

(మొదటి పేజీ తరువాయి )

# ఘనంగా అన్నబావు సాటే 104 జయంతి వేడుకలు



కృషిచేసిన ప్రతిఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అంతకు ముందు గ్రామస్తులు ఏర్పాటు చేసిన అన్నబావు సాటే జెండాను ఆవిష్కరించారు.తదనంతరం నిర్మల్ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ సాగర బాయిరాజన్న మాట్లాడుతూ అన్నబావు సాటే మార్గంలో మనమందరం నడుచుకోవాలని ,ఆయన రచించిన పుస్తకాలు మనకు చవల్సిన అవసరం ఎంతైనా ఉ ందన్నారు.అలాగే ప్రతి ఒక్కరికీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాల పోరాట ఫలితంగా మొన్ననే ఆగస్టు 01 వ తేదీన సుప్రీం కోర్టు లో తీర్పు రావడం జరిగింది కాబట్టి ఏ బి సి డి వర్గీ కరణ కు మద్దతు తెలిపినందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ మంద కృష్ణ మాదిగ తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చిత్ర పాటలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో తానూర్ మాజీ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్, సొసైటీ డైరెక్టర్ గోవింద్ రావు పటేల్ ,ఎల్వీ మాజీ సర్పంచ్ కను గంటి పోత రెడ్డి, అన్న భావు సాటే క్రాంతి సేన ఫోర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్ర బాన్ గణపతి, ఉపాధ్యాయులు గోరేకర్ శంకర్ ,రైటెడ్ ఆర్మి అమృత్ , లైన్ మేయిన్, పండ్లిక్ , రిటైడ్ ఏ ఆర్ ఎస్సై చిలింకర్ గంగాధర్ సినిమా డైరెక్టర్ కొత్తూరు శంకర్, అష్ట పోషెట్టీ సింగర్, లాలు గైక్వాడ్ ఝరి బి, కత్తి లక్ష్మణ్ , ఏల్వి గంగాధర్, సురేఖ బాయి ధుర్పత్ బాయి తానూర్ బాలాజీ, దత్తు, ఉమ్రి కే గ్రామ పంచాయతీ పెద్దలు , మహిళలు లక్ష్మన్ శ్రవణ్ సాయినాథ్ , శ్రీకాంత్ తది తరులు పాల్గొన్నారు.

# బీజేపీకి ఆంధ్రా తీపి అయితే... తెలంగాణ చేదు అయిందా?:

## - హరీశ్ రావు ఆగ్రహం

**హైదరాబాద్, ఆగస్టు 11 ( లోకంతీరు ) :** తెలంగాణకు కాంగ్రెస్, బీజేపీలు తీరని అన్యాయం చేశాయని విమర్శ ఆరు గ్యారెంటీల పేరుతో అబద్దాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న మాజీ మంత్రి రెండు పిల్లర్లు కూలితే కాళేశ్వరమే కూలినట్లు ప్రచారం చేశారని మండిపాటు బీజేపీకి ఆంధ్రా తీపి అయితే.. తెలంగాణ చేదు అయిందా? అని ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు కాంగ్రెస్, బీజేపీలు తీరని అన్యాయం చేశాయని విమర్శించారు. సిద్దిపేటలో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్, బీజేపీ తెలంగాణను దారుణంగా మోసం చేశాయన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అబద్దాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీలకు చెరో 8 ఎంపీ సీట్లను ఇస్తే తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఏ హామీని అమలు చేయడం లేదని విమర్శించారు. మహిళలకు రూ.2500, పెన్షన్ పెంపు వంటి హామీలను నెరవేర్చలేదన్నారు. బెల్ట్ దుకాణాలను బంద్ చేస్తానన్న కాంగ్రెస్ ఇప్పుడు మల్లీ గల్లీకో బెల్ట్ దుకాణం తెరిచిందన్నారు. మద్యం విషయంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు విమర్శలు చేసిన కాంగ్రెస్ ఇప్పుడేం చేస్తుందని నిలదీశారు. మద్యంపై బడ్జెట్‌లో గత ఏడాది కంటే ఈసారి రూ.7,300 కోట్లు ఎక్కువగా పెంచారన్నారు.ఏడాదిలో 2 లక్షల ఉ ద్యోగాలు ఇస్తానని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఆ హామీ ఎక్కడకు పోయిందో చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ నేతలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కూలిపోతే కాళేశ్వరం ప్రాజెక్టే కూలిపోయినట్లుగా ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం కూలిపోతే రంగనాయకసాగర్‌లోకి నీళ్లు ఎలా వచ్చాయో చెప్పాలన్నారు.



# మేడ్చల్ జిల్లాలో ఘోరం


## - రైలుకింద పడి తండ్రీ, ఇద్దరు కూతుళ్లు మృతి

**హైదరాబాద్, ఆగస్టు 11( లోకంతీరు ) :** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా గౌడవెల్లి రైల్వే స్టేషన్ వద్ద ఆదివారం దారుణం జరిగింది. రైలు ఢీకొని తండ్రి, ఇద్దరు కూతుళ్లు అక్కడికక్కడే మృతి చెందారు. మేడ్చల్ రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటున్న రైల్వే లైన్‌మెన్ కృష్ణ డ్యూటీకి వెళుతున్నాడు. తన వెంట ఇద్దరు కూతుళ్లనూ తీసుకెళ్లాడు.వారు వెళ్తుండగా రైలు ఢీకొని ముగ్గురు అక్కడికి అక్కడే చనిపోయారు. విషయం



తెలియగానే ఘటనాస్థలికి చేరుకున్న రైల్వే పోలీసులు విచారణ చేపట్టారు. ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు.

# మహనీయుల విగ్రహాలకు శుద్ధి





**నిజామాబాద్, ఆగస్టు 11(లోకంతీరు) :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్గర్ తిరంగా యాత్రలో భాగంగా ఆదివారం పగడాల దుబ్బ మండలంలోని మహనీయుల విగ్రహాలకు శుద్ధిచేసి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రధాని పిలుపు మేరకు విగ్రలకు శుద్ధిచేసి నివాళ్ళు అర్పించాడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ తో పాటు జిల్లా నాయకులు ,రాష్ట్ర నాయకులు పూర్తి అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణలో మరో రెండు రోజులు వర్షాలు ఆ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

- **పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడి**
- **భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన**
- **వర్షం కురిసే సమయంలో బయటకు వెళ్లకపోవడమే మంచిదని సూచన**




**హైదరాబాద్, ఆగస్టు 11 ( లోకంతీరు ) :** తెలంగాణలో మరో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.నిర్మల్, భూపాలపల్లి, ములుగు, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షం కురిసే సమయంలో బయటకు వెళ్లకపోవడం మంచిదని తెలిపింది.హైదరాబాద్‌లో రేపు ఉదయం ఆకాశం మేఘావృతమై ఉంటుందని, సాయంత్రం తర్వాత జల్లులు కురిసే అవకాశముందని తెలిపింది. మధ్యాహ్నం కాస్త ఎండ వచ్చినప్పటికీ సాయంత్రానికి వాతావరణం చల్లబడి జల్లులు కురిసే అవకాశముందని వెల్లడించింది.

# బహ్రెయిన్ జైల్లో సిరిసిల్ల వాసి...

## - కేంద్రమంత్రికి కేటీఆర్ లేఖ

- పాస్‌పోర్ట్ పోగొట్టుకొని బహ్రెయిన్ జైల్లో మానువాడ నర్సయ్య
- నర్సయ్యకు అండగా ఉంటానని కేటీఆర్ హామీ
- భారత్‌కు రప్పించేందుకు కృషి చేస్తానని వెల్లడి




**సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 11 ( లోకంతీరు ) :** బహ్రెయిన్ జైల్లో చిక్కుకుపోయిన సిరిసిల్ల జిల్లాకు చెందిన మానువాడ నర్సయ్యను స్వదేశానికి తీసుకు రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రమంత్రి ఎస్ జైశంకర్‌కు లేఖ రాశారు. జిల్లాకు చెందిన తంగళ్లపల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన 62 ఏళ్ల నర్సయ్య పాస్‌పోర్ట్ పోగొట్టుకొని బహ్రెయిన్‌లో చిక్కుకుపోయారు.నర్సయ్యకు అండగా ఉంటానని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఆయనను భారత్‌కు రప్పించేందుకు కృషి చేస్తానన్నారు. నర్సయ్యను తీసుకువచ్చేలా విదేశాంగ శాఖతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా చొరవ చూపాలని కోరారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయానికి కూడా కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. బహ్రెయిన్ బీఆర్ఎస్ పార్టీ ఎన్నారై విభాగం, బీఆర్ఎస్ ఎన్నారై విభాగం సమన్వయం చేసుకొని విడుదలకు సహకరించాలని సూచించారు.

## భక్తి సమాచారం

### శంకర ప్రీతికరమైన శ్రావణ మాసం

– పరమేశ్వరుడు స్వయంగా చెప్పినమాట:



12 మాసములలో నాకు అత్యంత ప్రీతిపాత్రమైనది శ్రావణము. దీనికి ఈపేరు శ్రవణ నక్షత్రముతో కూడిన పూర్ణిమ నాడు రావడం వలన మాత్రమే కాక దీనియొక్క మాహాత్మ్యము వినుటకు ఆనందకరమై/యొగ్యమై అనేక సిద్ధులను ఇచ్చునది గావున ఈపేరు వచ్చినది.శ్రావణ మాసంలో విధింపబడిన విధులలో ఏ ఒక్కటి అయినా శ్రద్ధగా చేసిన వారు నాకు అత్యంత ప్రియులు. నాకు ఈ మాసము కంటే ప్రియమైనది మరియొకటి లేదు. ఈమాసంలో కోరికలతో పూజించిన వారి కోరికలన్నీ తీరుస్తాను. కోరికలు లేకుండా పూజించిన వారికి మొక్షాన్నీ ఇస్తాను. ఈ మాసంలో ఏ ఒక్క తిథి, వారము కూడా వ్రత ప్రాముఖ్యము లేకుండా లేవు. మహాభారతంలో అనుశాసనిక పర్వంలో ఈమాసం గురించి చెప్తూ %-%ఎవరైతే శ్రావణ మాసంలో ఏక భుక్తము (ఒక్కపూట భోజనం) చేస్తూ ఇంద్రియ నిగ్రహముతో గడుపుతారో వారికి అన్ని తీర్థములయందు స్నానము చేసిన ఫలితమే కాక వారికి వంశాభివృద్ధి కూడా జరుగుతుంది.ఈ నెలలో దైవకార్యాలు స్వల్పంగా చేసినా సరే అవి అనంత ఫలితాలను ఇస్తాయి. మాసమంతా వ్రతం చేయదలచిన వారు భూశయనం, బ్రహ్మచర్యం పాటిస్తూ సత్యమునే పలకాలి. ఫలహారము లేదా హవిష్యాన్నాము ఆకులో మాత్రమే భుజించాలి. ఆకుకూరలు తినరాదు. ఈ మాసంలో చేసే నమస్కారములు, ప్రదక్షిణలు సాధారణ సమయాలలో చేసే వాటికన్నా వేలరెట్ల ఫలితాన్ని ఇస్తాయి.

శ్రావణమాసం వచ్చిందంటే, పిల్లలనుండి పెద్దల వరకు ఆనందించని వారుండరు. నూతన వధువులకు, గృహిణులకు, బ్రహ్మచారులకు, గృహస్థులకు, లౌకికానందాన్నే కాక ఆధ్యాత్మికానందాన్ని కూర్చేది శ్రావణం. ఈ మాసంలో గృహాలన్నీ పసుపు కుంకుమలతో, పచ్చని మామిడాకు తోరణాలతో ఏర్పడిన లక్ష్మీ శోభతో నిండి, ఉజ్జ్వలంగా ప్రకాశిస్తాయి.ఆధ్యాత్మిక దృష్టితో చూచినప్పుడు వర్షర్తువు అనగా శ్రావణ, భాద్రపద మాసముల కాలం, వేదాధ్యయన కాలంగా చెప్పబడినది. అసలు 'శ్రావణ'మనే ఈ మాస నామమునందే వేదకాలమనే అర్థం ఉన్నది. శ్రవణమనగా "వినుట"అని అర్థం. వేదము గ్రంధమువలె పఠనం చేసేది కాదు. విని నేర్వదగినది. దీనిని వినిపించేవాడు గురువు. విని నేర్చుకొనే వారు శిష్యుడు. ఈ వేదమునకే 'స్వాధ్యాయ'మనేది మరో నామం.వేదాధ్యయనం చేసే వానికి మోహం తొలగి, బ్రహ్మ స్వరూపం ద్యోతకమవుతుందని రామాయణమందు చెప్పబడినది. దీనిని బట్టి శ్రావణ మాసం వేదాధ్యయన సమయమని త్రేతాయుగమునందే చెప్పబడినట్లు తెలుస్తున్నది.

స్త్రీలకూ వేదపఠనంతో సమానమైన లలితా సహస్రనామాది స్తోత్ర పఠనాలు, నోములు, వ్రతాలు, మోహమును తొలగించి, సౌభాగ్యము నిచ్చేవి. అందుచేతనే ఈ మాసం రాగానే నూతన వధువులు మంగళ గౌరీ వ్రతమును ఐదు సంవత్సరాల పాటు నిర్వర్తిస్తారు.పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతం ఆచరిస్తారు. పూర్ణిమనాడు ఆడపిల్లలందరూ తమ సోదరులకు రాఖీలు కట్టి, వారితో సోదర ప్రేమను పంచుకొంటూ, ఈ ఆనందానికి సంకేతంగా వారినుండి బహుమతులను పొంది హృదయ పూర్వకంగా ఆనందిస్తారు. "గృహిణీ గృహముచ్యతే" అని చెప్పినందున, గృహిణులు ఆనందంగా ఉంటే ఆ గృహంలోని వారందరూ ఆనందంగానే ఉంటారు. శ్రావణం ఈ విధంగా సంతోషాన్ని కలిగించేదవుతున్నది.

ఈ మాసంలోనే బహుళ అష్టమినాడు శ్రీకృష్ణుడవతరించిన రోజు. కనుక కృష్ణాష్టమీ వ్రతాచరణం ఒక ముఖ్యమైన విషయంగా పరిగణించాలి. శ్రావణ పూర్ణిమనాడు, బ్రహ్మాచారులు గాని, గృహస్థులు గాని, శ్రౌత స్మార్త నిత్య కర్మానుష్టాన సిద్ధికి నూతన యజ్ఞోపవీత ధారణ అనాదిగా ఆచారంగా వస్తున్నది.ఇక కర్షకులు మెరుపులతో, గర్జనలతో కూడిన మేఘాలు వర్షధారలతో దేశమును చల్ల పరచునపుడు కృష్యాది కార్యములు నిర్విఘ్నంగా సాగగలవని, తమ మనోరథాలు

### పారిస్ ఒలింపిక్స్ 2024 లో మరో మెడల్ సాధించిన రెజ్లర్




## సినిమా

### పెళ్లిళ్లను అపహాస్యం చేయకండి ప్లీజ్..

#### థియేటర్లలో వివాహాలపై కృష్ణవంశీ విజ్ఞప్తి

- 2001లో విడుదలైన మురారి సినిమా
- మహేశ్‌బాబు బర్త్ డే సందర్భంగా 4కే వెర్షన్‌లో రీరిలీజ్
- థియేటర్లలో పెళ్లిళ్లు చేసుకున్న జంటలు
- ఆవేదన వ్యక్తం చేసిన దర్శకుడు కృష్ణవంశీ




థియేటర్లలో పెళ్లిళ్లు చేసుకుని మన సంస్కృతి, సంప్రదాయాలను అపహాస్యం చేయొద్దని ప్రముఖ దర్శకుడు కృష్ణవంశీ కోరారు. మహేశ్‌బాబు నటించిన సూపర్ హిట్ మూవీ మురారిని ఇటీవల రీ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కొందరు యువతీయువకులు ఆ సినిమాను ప్రదర్శిస్తున్న థియేటర్లలో పెళ్లిళ్లు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాకెక్కి వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోను చూసి కృష్ణవంశీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా సినిమా హాళ్లలో పెళ్లిళ్లు చేసుకుని మన సంస్కృతిని అవమానించవద్దని కోరారు. తెలిసీ తెలియక వాళ్లు అలా చేసి ఉంటారని భావిస్తున్నట్లు పేర్కొన్న ఆయన.. వారికి మంచి భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నట్లు చెబుతూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.2001లో విడుదలైన మురారి సినిమాను కృష్ణవంశీ తెరకెక్కించారు. సూపర్ డూపర్ హిట్ అయిన ఈ సినిమాను మహేశ్‌బాబు బర్త్ డే సందర్భంగా 4కే వెర్షన్‌లో ఆగస్టు 9న తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేశారు. సినిమాలో 'అలనాటి రామచంద్రుడు..' పాట వస్తున్న సమయంలో చాలా థియేటర్లలో పలవురు పెళ్లిళ్లు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వీటిని షేర్ చేస్తూ 'కొత్త జంటలను ఆశీర్వదించాలని' కృష్ణవంశీకి ట్యాగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కృష్ణవంశీ ఇలా స్పందించారు.

### అవతార్-3 మూవీ టైటిల్, విడుదల తేదీ ప్రకటన



- అవతార్ 3 మూవీకి 'అవతార్: ఫైర్ అండ్ యాష్' పేరు ఖరారు
- 2025 డిసెంబర్ 19న విడుదల కానున్న చిత్రం
- కీలక అప్‌డేట్స్ శనివారం అధికారికంగా ప్రకటన

అవతార్-3 సినిమాపై కీలక అప్‌డేట్స్ వచ్చాయి. 'డిస్నీ డీ23 కన్వెన్షన్' వేదికగా శనివారం ప్రకటించిన పలు సినిమాల విడుదల తేదీలు, టైటిల్స్ జాబితాలో అవతార్-3 కూడా ఉంది. హాలీవుడ్ దర్శక దిగ్గజం జేమ్స్ కామెరూన్ రూపొందిస్తున్న 'అవతార్ 3' మూవీకి 'అవతార్: ఫైర్ అండ్ యాష్'గా పేరుని ఖరారు చేసినట్టు వెల్లడించారు. ఈ మేరకు అవతార్, డిస్నీ అధికారిక ఇన్‌స్టాగ్రామ్ పేజీలపై ఈ వివరాలను తెలిపారు. "అవతార్ తదుపరి సినిమా పేరు 'అవతార్: ఫైర్ అండ్ యాష్'. 19 డిసెంబర్ 2025న పండోరకు (సినిమాలోని కల్పిత ఉపగ్రహం) తిరిగి వెళ్లేందుకు థియేటర్లలో సిద్ధంగా ఉండండి" అని పేర్కొన్నారు.ఇదిలావుంచితే అవతార్-3 సినిమాలో జో సల్దానా, సామ్ వర్తింగ్టన్ నటించనున్నారు. 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' పేరిట అవతార్-2 భారత్‌లో విడుదలైంది. ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ వంటి భాషలలో విడుదలై ఈ మూవీ ప్రశంసలుఅందుకుంది. విమర్శకులు సైతం ప్రశంసలు జల్లుకురిపించారు.కాగా అవతార్-3కి సంబంధించి ఈ ఏడాది ఏప్రిల్‌లో దర్శకుడు జేమ్స్కామెరూన్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. మూడవ భాగం సినిమాలోకథ.. భూమిని, పండోరను కాపాడే దశలోకి మారుతుందని ప్రకటించారు. ఈ మేరకుపండోర గ్రహం మీద ఇతర సంస్కృతుల కోసంఅన్వేషిస్తున్నామని, బ్యాడ్-గయ్ కథను మరింత బలంగా మార్చబోతున్నామనివెల్లడించారు. ఇక సల్లీ కుటుంబానికి సంబంధించిన కొన్నికొత్త విషయాలు ఉంటాయని ఆయన వివరించారు.



### ఫొటో గ్రాఫర్లపై తాప్సీ పన్ను అసహనం

ప్రముఖ నటి తాప్సీ పన్ను ఫొటో గ్రాఫర్లపైఆగ్రహం వ్యక్తం చేసింది. 'మరీ నా మీద పడకండి' అంటూ వారికి సూచించింది. తాప్సీనటించిన 'ఫిర్ హై హసీన్ దిల్ రూబా' సినిమా నేరుగా నెట్ ఫ్లిక్స్‌లో విడుదలైంది. ఈసందర్భంగా ముంబైలో సెలబ్రిటీల కోసం స్పెషల్ షో వేశారు. సినిమా పూర్తయ్యాక తాప్సీథియేటర్ నుంచి బయటకు రాగానే ఆమె ఫొటోల కోసం ఫొటోగ్రాఫర్లు ఎగబడ్డారు.వారంతాతనకు సమీపానికి రావడంతో ఒకింత అసహనానికి గురైన తాప్సీ, నా మీద పడకండి, అలాదగ్గరగా వస్తే భయంగా ఉందంటూ వెళ్లిపోయింది. ఆ తర్వాత పలువురు ఫొటోగ్రాఫర్లు ఆమెకుసారీ చెప్పారు. ఫొటోగ్రాఫర్లకు బై బై... థ్యాంక్యూ అని చెప్పుకుంటూ వెళ్లింది. ఇందుకుసంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.


Edited ,Printed, Published & Downloaded at S.S Printers & File Makers , Pusalagally, Jawahar Road, Town & Dist. Nizamabad -503001 : Telangana State
www.lokamteeru.com RNI No. TEL/TEL/22018/76342 Editor : Byagal Srinivas Office Address : Chandra Shekar Colony , Nizambadad -